United International Journal of Multidisciplinary Research
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# భారతీయ జ్ఞాన వ్యవస్థలో తెలుగు శతకాలు - ఒక పరిశీలన

**కవల ప్రేమ కుమారి**
తెలుగు అధ్యాపకురాలు
ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం

**సారాంశం:** భారతీయ జ్ఞాన వ్యవస్థ (Indian Knowledge System-IKS) అనేది భారతీయ సమాజం అనుభవం, ఆచారం, ధర్మబోధ, నైతిక విలువలు. ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక నియమాలను సమగ్రంగా ప్రతిబింబించే జ్ఞాన సంపద. ఈ జ్ఞానం కేవలం శాస్త్రగ్రంథాల్లోనే కాక ప్రజల నిత్యజీవితంలో, మౌఖిక సంప్రదాయాల్లో, సాహిత్య రూపాల్లో విస్తృతంగా వ్యక్తమైంది. తెలుగు సాహిత్యంలో శతక సాహిత్యం ఈ ప్రజ్ఞానానికి ప్రత్యక్ష ప్రతిరూపం. వేమన శతకం, సుమతి శతకం వంటి శతకాలు సామాన్య ప్రజలకు ధర్మం, నీతి, ఆచరణాత్మక జ్ఞానాన్ని సరళంగా బోధించాయి. తెలుగు భాషలో శతక సాహిత్యం ప్రజాప్రియ జ్ఞాన రూపంగా ఎదిగింది.

శతకం అనేది శతాధి పద్యాలతో రూపొందిన సాహిత్య ప్రక్రియ. ఇది సామాన్య ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో జీవన సత్యాలను బోధిస్తుంది. ఈ కారణంగా శతకాలు భారతీయ జ్ఞాన వ్యవస్థలో ప్రజల జీవితానికి దగ్గరైన జ్ఞాన రూపంగా గుర్తించబడతాయి.

**కీలకపదాలు:** భారతీయ జ్ఞాన వ్యవస్థ, తెలుగు శతకాలు, వేమన శతకం. సుమతి శతకం, నీతి, ధర్మం.

## భారతీయ జ్ఞాన వ్యవస్థ: భావన మరియు లక్షణాలు

భారతీయ జ్ఞాన వ్యవస్థ అనేది గ్రంథకేంద్రితమైన జ్ఞానం మాత్రమే కాదు; అది జీవనకేంద్రితమైన జ్ఞానం. జీవితం ఎలా గడపాలి, సమాజంలో ఎలా ఉండాలి, వ్యక్తిగతంగా ఎలా ఆలోచించాలి అనే ప్రశ్నలకు సమాధానమే IKS. ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే పురుషార్థాల సమతుల్యతే దీని మౌలిక సూత్రం. ఈ జ్ఞానం ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు మాత్రమే కాక జానపద గేయాలు, సామెతలు, శతకాల ద్వారా ప్రజలలోకి వ్యాపించింది.

## 2. తెలుగు శతక సాహిత్యం- ప్రజ్ఞాన రూపం

తెలుగు శతకాలు ఒక శాస్త్రగ్రంథంలా కాకుండా, ప్రజలకు నిత్యజీవిత మార్గదర్శకంగా నిలిచాయి. ఒక పద్యం ఒక జీవన పాఠం అన్నట్టుగా శతకాలు నిర్మితమయ్యాయి. తక్కువ పదాల్లో లోతైన భావాన్ని చెప్పడం శతకాల ప్రత్యేకత. అందువల్లే అవి శతాబ్దాలుగా ప్రజల మేధస్సులో నిలిచిపోయాయి.

**3. శతకాలు మరియు భారతీయ జీవన దృక్పథం**

శతకాలు భారతీయ జీవన విధానాన్ని సరళంగా ప్రతిబింబిస్తాయి. ధర్మబద్ధమైన జీవనం. నియమబద్ధత, సామాజిక బాధ్యత, ఆత్మవికాసం వంటి అంశాలు వీటిలో సహజంగా నిక్షిప్తమై ఉన్నాయి. అందుకే శతకాలు ఒక సాహిత్య ప్రక్రియ మాత్రమే కాక, ఒక జీవన శాస్త్రంగా నిలిచాయి.

**4. శతక సాహిత్యం: భారతీయ జ్ఞాన వ్యవస్థలో జీవన మార్గదర్శకం**

భారతీయ జ్ఞాన వ్యవస్థలో (IKS) జ్ఞానం అనేది కేవలం గ్రంథస్థమైన తాత్విక చర్చ మాత్రమే కాదు. అది మనిషి రోజువారీ జీవితాన్ని సరిచేసే ఆచరణాత్మక విజ్ఞానం. ఈ లక్షణం తెలుగు శతక సాహిత్యంలో అత్యంత స్పష్టంగా కనిపిస్తుంది. వేమన, సుమతి వంటి కవులు జీవితం ఎలా జీవించాలో చిన్న పద్యాలలోనే లోతైన తత్త్వాన్ని చెప్పారు.

**5. వేమన శతకం: అనుభవజ్ఞానం మరియు సామాజిక ధర్మం**

వేమన శతకం భారతీయ జ్ఞాన వ్యవస్థలోని అనుభవ సిద్ధాంతానికి ప్రతిరూపం. వేమన తత్వం గ్రంథజ్ఞానం కన్నా అనుభవజ్ఞానాన్ని గొప్పగా చూస్తుంది.

**ఉదాహరణ**

"అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పలుకు జల్లగాను"

ఈ పద్యం వ్యక్తి ప్రవర్తన, మానసిక స్థితి గురించి లోతైన జ్ఞానాన్ని అందిస్తుంది. ఇది భారతీయ జ్ఞాన వ్యవస్థలోని ఆత్మపరిశీలన సూత్రాన్ని సూచిస్తుంది.

**4. సుమతి శతకం: రాజనీతి మరియు సామాజిక జ్ఞానం**

సుమతి శతకం ప్రధానంగా ప్రాయోగిక జ్ఞానాన్ని బోధిస్తుంది. వ్యక్తి ఎలా మాట్లాడాలి, ఎలా ప్రవర్తించాలి. సమాజంలో ఎలా నిలవాలి అనే విషయాలను స్పష్టంగా చెబుతుంది.

**ఉదాహరణ:**

"తనకోపమె తన శత్రువు

తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ"

ఈ పద్యం కోపం వాళ్ళ కలుగు నష్టాలు, శాంతం వల్ల కలుగు లాభాలు గురించి విశ్లేషిస్తుంది. మనిషి ఎలా వుండాలో తెలుపుతుంది.

**5. శతక సాహిత్యం సంప్రదాయం నుండి ఆధునికత వరకు**

శతక సాహిత్యం కాలానుగుణంగా తన ప్రయోజనాన్ని మార్చుకున్నప్పటికీ, మూలభూత జ్ఞాన విలువలను కోల్పోలేదు. ఆధునిక కాలంలో కూడా శతకాలు విద్యా బోధన, నైతిక విద్య, వ్యక్తిత్వ వికాసంలో ఉపయోగపడుతున్నాయి. ఇది IKS యొక్క నిరంతరత్వాన్ని సూచిస్తుంది.

**ముగింపు :**

తెలుగు శతకాలు భారతీయ జ్ఞాన వ్యవస్థలో కేవలం సాహిత్య ప్రక్రియగా కాకుండా, జీవన తత్త్వాన్ని బోధించే జ్ఞాన సంపదగా నిలుస్తాయి. అందువల్ల తెలుగు శతకాలు IKS అధ్యయనంలో కీలకమైన ఆధారాలుగా నిలుస్తాయి.

**ఆధార గ్రంథాలు:**

1. వేమన శతకం - ఆంధ్ర సాహిత్య అకాడమీ ప్రచురణ.
2. సుమతి శతకం వావిళ్ళ ప్రచురణ.
3. భారతీయ తత్త్వశాస్త్ర పరిచయం తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ.
4. తెలుగు సాహిత్య చరిత్ర ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ.